


# కలిసొచ్చిన కళ్యాణఘడియ

ఎం.సి. శివశంకరశాస్త్రి

శ్రీకర్ వయస్సు బహుశా మూడు పదులుండవచ్చు.

ఇంకా బ్యాచులరే.

అతగాడి జుట్టు తీరూ; వేసే ఆ డ్రెస్సులను బట్టి, జీవితంలో ఖరీదైనదేదో పోగొట్టుకునుంటాడని కచ్చితంగా చెప్పవచ్చు.

సంవత్సరం క్రితం మా ఆఫీసుకి బదిలీపై వచ్చి డ్యూటీలో జాయిన్ అయిన మరుక్షణాన నా ప్రక్క సీట్లో కూచుని నవ్వుతూ పలుకరించి, తనక్కావలసిన వివరాలన్నీ తెలుసుకుని, తన పనిలో తాను నిమగ్నమై పోయాడు. అలా మా ఇద్దరి మధ్యా అంకురిం చిన స్నేహం బాగా బలపడి, ఒకరినొకరు "ఒరేయ్' అనుకునే స్టేజికొచ్చాం.

000

ఆ రోజు సాయంత్రం ఇద్దరం కలిసి అలా మునిసిపల్ పార్క్‌కెళ్లి మూలనున్న ఓ బెంచీ మీద కూచుని, లోకాభిరామాయణం మాటాడుకుంటూన్న సమయాన, మాటామాటల్లో "ఒరేయ్! ఎంతో కాలంగా నిన్నోమాట అడగాలనుకుంటున్నాను. అడగనా?" అన్నాను.

అడగమన్నట్టు తలూపేసరికి, "ఇంతకీ నువ్వు పెళ్లెందుకు చేసుకోలేదు? ఏదైనా ప్రాబ్లమా? లేక మరేదేనా కారణం వుందా??" అడిగేను.

వాణ్నీ ప్రశ్న బాగా ఇబ్బంది పెట్టిందేమో... "ఇప్పుడా వివరాలు నీకంత అవసరమంటావా?" నా కళ్లల్లోకి అదోలా చూస్తూ అన్నాడు.

"చెప్పకూడనిదైతే చెప్పకు" అన్నాను.

"అదేదో సామెత చెప్పినట్టుగా, విషయం గుర్తుచేసి, చెప్పకూడనిదైతే చెప్పకనంటే ఇంకేమనగలను? అయినా ఇప్పుడా విషయం విప్పిచెప్పడమంటే నా బాధామయప్రేమగాథను గుర్తు చేసుకుని మళ్లీ బాధపడాల్సొస్తుంది."

అలా బాధపడే విషయాలేమైనా వుంటే ఆత్మీయులకు చెప్పు కోవటం వల్ల, కొంతవరకు ఊరట కలుగుతుందిరా పిచ్చి నాయనా!"

"ఏడిశావ్ గాని, ఇక గమ్మునుండు."

"----------------!"

"మనిద్దరి మధ్యా వున్న స్నేహబంధాన్ని బట్టి విషయం నీకు చెప్పటానికేమీ అభ్యంతరం లేదు గానీ, ఇది మరొకరికి మాత్రం తెలియనివ్వకూడదు" షరతు పెట్టేడు.

చేతిలో చెయ్యేశాను.

"ఊఁ! విను. ఊళ్లో మా ఇంటి వెనకాల వీధిలోనే వరూధిని అనే మా దూరపుచుట్టాలమ్మాయి వుండేది. ఇద్దరం సమవయస్కులం కనుక, నాతో పాటే చదువుకుంటూ ఆడుతూ పాడుతూ వుండేది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆ బ్రహ్మదేవుడు పదిమంది ఆడవారికి అతకాల్సిన అందచందాలన్నీ వరూధిని కొక్కదానికే పొదిగి సృష్టించాడేమోననిపించేది. ఊళ్లో మాది కొంతవరకు పేరున్న రైతుకుటుంబం కనుక, నేను అప్పుడప్పుడు పొలాలకేసి వెళ్లినప్పు డల్లా తనూ సరదాగా నాతో పాటు పొలాని కొస్తూండేది, సాయం వేళల్లో అందరం కలిసి ఎంచక్కా ఆడుకునేవాళ్లం కూడా.

"కాలమిలా దొర్లిపోతూండగా పలు కేలండర్లు గోడ దిగి పోయాయి. వయసు పెరిగే కొలదీ అభ్యంతరాలు పెరిగి ఇద్దరం కలిసి మాటాడుకోవటమన్నదే అరుదైపోయింది. అనంతరం టెంత్ క్లాస్‌తో ఆమె చదువువాగిపోయింది." చెప్పి జేబులు తడుము కోవటం మొదలెట్టాడు.

"ఆమె చదువు సంగతేమో గానీ, ఇప్పుడు నువ్వు చెప్పటమెందు కాపేసినట్టూ?"

"కాస్తాగరా నాయనా!" అంటూ జేబులోంచి సిగరెట్ బయటికి తీసి వెలిగించి గట్టిగా దమ్ము పీల్చి, "నేను కాలేజీకెళ్లాలన్నా, రావాలన్నా, వాళ్లింటి ముందునుంచే వెళ్లిరావాలి. అయినా అమ్మాయితో మాటాడే అవకాశమే దొరికేది కాదు.

"ఇలా వుండగా, ఓ సారి, మా ఇంటికి కొంత దూరంలోనే

వుంటూన్న మా మేనత్త కూతురి పెళ్లికి వాళ్ల కుటుంబమంతా వచ్చింది. భోజనాలయ్యాక పిండారబోసినట్టున్న వెన్నెల్లో ఇద్దరం కలిసెళ్లి, వాళ్లింటి ముందున్న బాదం చెట్టు కింద కూచుని, సరదాగా మాటాడుకుంటూండగా, అటుగా ఇంటికెళ్తూ వాళ్ల పెదనాన్నగారు మమ్మల్నిద్దర్నీ గమనించి, మందలించెళ్లేసరికి, ఎవరికి వాళ్లం, గమ్మునెళ్లిపోయాం. అనంతరం నాకు డిగ్రీ కాలేజీలో సీటు రావ టం, జాయిన్ అవటం, అన్నీ చకచకా జరిగిపోయాయి. కనీసం ఉత్తరాల ద్వారానైనా ఒకరినొకరు పలుకరించుకుందామని అతి కష్టం మీద ఆమెకు నా కాలేజీ అడ్రస్ వగైరాలు అందజేయటం జరిగింది." చెప్పి శూన్యంలోకి తదేకంగా చూస్తూండిపోయాడు.

"అబ్బా! మళ్లీ ఏమైందిరా బాబూ?" విసుగ్గా అన్నాను.

"నేను డిగ్రీ చేరిన ఆరునెలల కనుకుంటాను, వరూధిని దగ్గర్నుంచి ఓ ఉత్తరమొచ్చింది. వాళ్లమ్మ తరపు చుట్టాలబ్బాయికివ్వ తలంపుతో హడావుడిగా నిశ్చయతాంబూలాలు కూడా అందుకోవడం అయి పోయింది. 'నీకు నేను కావాలనుకుంటే వెంటనే వచ్చి నీతో తీసుకెళ్లు. లేదంటే నన్నిక శాశ్వతంగా మరచిపో' అంటూ కన్నీటి పర్యంతంగా రాసుంది. అది మన పోస్టల్ వారి పుణ్యమా అని దాదాపు రెండు వారాలు ఆల స్యంగా అందింది. ఆ రాత్రికే బయల్దేరి మా ఊరెళ్లాను. ఇంటికెళ్లగానే అమ్మాయి చావు వార్త చెవిని పడేశారు మా వాళ్లు. ఆ వార్త వినటం తోటే నా మనసు కకావికల మైపోయింది. ఇక పెళ్లి, పేరం టాల జోలికెళ్లకూడదన్న గట్టి నిర్ణయంతో ఇలా బ్యాచులర్‌గా వుండి పోయాను తప్ప, మరే కారణమూ లేదు" చెప్పి గట్టిగా నిట్టూర్చాడు.

"నీకు పిచ్చి పట్టి బాగా ముదిరిపోయిందిరోయ్ బాబూ! బాగా ముదిరిపోయింది" పకపకా నవ్వాను.

"షటప్!" గుర్రున నా ముఖంలోకి చూశాడు.

"కాకపోతే మరేంటోయ్? పెళ్లీపేరంటాలిక వద్దని గమ్మునున్నంత మాత్రాన పోయిన నీ వరూధిని మళ్లీ బతికొస్తుందా? పిచ్చి ఆలోచనల్తో జీవితం పాడు చేసుకోకుండా నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకుని సుఖమయం చేసుకో" చెప్పి మెల్లిగా లేచాను.

"మహా చెప్పొచ్చావ్ గానీ, ఇక నోరు మూసుకు నడువురా!" వినీ వినబడనట్టు గొణుగుతూ నన్ననుసరించాడు.

000

అప్పుడప్పుడూ శ్రీకర్ మా ఇంటికొచ్చి పోతుండటంతో, మా పక్క ఫ్లాట్‌లోనే వుంటూన్న రిటైర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య గార్కి ఓ సారి పరిచయం చేశాను. ఇటీవలే రమణయ్యగారి భార్య పార్వతమ్మ ఓ యాక్సిడెంట్‌లో పోయింది. ఏడాది క్రితం పసుపు కుంకుమలకు దూరమై, రెండేళ్ల కొడుకుతో పాటు పుట్టిల్లు చేరిన పెద్దకూతురు వసుంధర, ఇంకా పెళ్లి కావలసిన రెండవ అమ్మాయి విజయతో వుంటూన్నారాయన. అమ్మాయి లిద్దరూ చూడచక్కని చుక్కలే.

అప్పుడప్పుడూ శ్రీకర్ మా ఇంటికొచ్చి పోతుండటంతో, మా పక్క ఫ్లాట్‌లోనే వుంటూన్న రిటైర్డ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య గార్కి ఓ సారి పరిచయం చేశాను. ఇటీవలే రమణయ్యగారి భార్య పార్వతమ్మ ఓ యాక్సిడెంట్‌లో పోయింది. ఏడాది క్రితం పసుపు కుంకుమలకు దూరమై, రెండేళ్ల కొడుకుతో పాటు పుట్టిల్లు చేరిన పెద్దకూతురు వసుంధర, ఇంకా పెళ్లి కావలసిన రెండవ అమ్మాయి విజయతో వుంటూన్నారాయన. అమ్మాయి లిద్దరూ చూడచక్కని చుక్కలే.

ఓ రోజు సాయంత్రం రమణయ్యగారు నాతో మాటాడుతూ, ఆ మాటల సందర్భంగా, "శ్రీకర్ మా చిన్నమ్మాయిని చేసుకుంటాడేమో ఓ సారి అడిగిచూడగలరా?" అన్నారు. సరేనని విషయం మన వాడి చెవిన పడేశాను. కానీ స్పందన లేదు. కాకపోతే శ్రీకర్ మా ఇంటికొచ్చినపుడల్లా రమణయ్యగారింటికెళ్లి ఓ అరగంట కాలక్షేపం చేసి రావటం, బాగా అలవాటైంది.

ఓ రోజు నేనూ, రమణయ్యగారూ కలిసి ఓ పని మీద అలా బయటికెళ్లాం. ఆ సమయాన మా ఇంటికొచ్చిన శ్రీకర్, నేనింటలేనని తెలుసుకుని, తిన్నగా రమణయ్యగారింటికెళ్లి, డాబా మీదున్న వాళ్ల చిన్నమ్మాయితో మాటలకు దిగాడు.

ఆ మాటల్లో "ఏమండోయ్! ఎంతో కాలంగా మిమ్మల్నో మాట అడగాలనుకుంటున్నాను. అడగనా?" అంది విజయ.

"అడగండి" అన్నాడు.

"మనిషికి పెళ్లి అవసరమంటారా?" ప్రశ్నించింది.

"ఎవరికి?" శ్రీకర్ ఎదురు ప్రశ్న.

"ప్రేమలో గాయపడ్డ మనిషికి."

"హూఁ! ప్రేమలో గాయపడ్డవారికి పెళ్లి ప్రస్తావన ఎందుకండీ?"

"పెళ్లికి దారి తీసేది ప్రేమే కదా?"

"ఇంతకీ మీరెవర్ని గురించి అడుగుతూంట?"

"నా గురించే. నేను డిగ్రీ చదివే రోజుల్లో ఆదిత్య అనే మా క్లాస్ మేట్‌ని గాఢంగా ప్రేమించాను. నా డిగ్రీ పూర్తయ్యాక ఇంట నా పెళ్లి



"షాకవకు తల్లీ! గమ్మున నాతో కిందికి నడు!" వసుంధర చేయి పట్టుకుని, గబగబా మెట్లు దిగి, తిన్నగా దేవుడి గదిలోకెళ్లిన విజయ, చేత కుంకుమభరిణ పట్టుకుని రాగానే, అందులోని కుంకుమ తీసి వసుంధర ముఖాన బొట్టు పెట్టాడు శ్రీకర్. సరిగ్గా అదేసమయానికి, బయటి నుంచి వచ్చి గడప దాటి లోని కొచ్చిన రమణయ్యగారా దృశ్యం కళ్లారా చూసి, అమితానందంగా శ్రీకర్ దగ్గరికెళ్లి, "బాబూ! నీ విశాలమనోభావాలకు కృతజ్ఞుణ్ని. పసుపుకుంకుమలకు దూరమై మోడుగా నిలిచిన నా కూతురికి మళ్లీ వాటిని ప్రసాదించి, తోడుగా నిలిచేందుకంగీకరించిన నీలో ఓ సంస్కర్తను చూస్తున్నాను" అంటూ అప్రయత్నంగా చుతులు జోడించారు.

ప్రస్తావన జరిగినపుడు, మా నాన్నగారికి నా ప్రేమ గురించి వివరించాను. ఎలాంటి పరిస్థితుల్లోనూ కులాంతరవివాహం చేసుకో వీల్లేదని శాసించారు నాన్న. అయినా, తన ప్రయత్నంగా ఓ రోజు తను మాఇంటికొచ్చి 'అంకుల్! నేనూ, మీ అమ్మాయి



ప్రేమించుకున్నాం. మీ అనుమతి తో పెళ్లి చేసుకోవాలనుకుంటు న్నాను'-అంటూ విషయం వివ రించి చెప్పగా, కులం అడ్డుపెట్టుకుని ఆదిత్యను బాగా తిట్టిపడేసి, చివరికి చేయి చేసుకున్నారు కూడా. అందుకు కలత చెందిన అతను ఆ రాత్రే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు."

"ఇంతకీ మీరీ విషయాన్ని నాకెందుకు చెబుతున్నారు?"

"మా విజయను చేసుకుంటారా? అని డైరెక్ట్‌గా మా నాన్నగారు మిమ్మల్నడగకుండా, మీ అభిప్రాయం కనుక్కోమని మా అక్కతో చెప్పారట. ఈ ఉదయం మాటామాటల్లో అక్క నన్నడిగింది. ఇష్టం లేదని చెప్పాను."

"కారణం తెలుసుకోవచ్చా?" వెంటనే శ్రీకర్ ప్రశ్నించాడు.

"మా అక్క కూడా ఇలాగే అడిగింది. పెళ్లితో అవసరమే మిటన్నాను. ఆడదానికి మగతోడు అవసరం అంది అక్క. మరి నీ కథేంటన్నాను ఆమెతో."

" 'నేను విధవరాలిని. పైగా నాకో కొడుక్కూడా వున్నాడు' అనుకుంటుంది. అవునా?"

"యూ ఆర్ కరెక్ట్. ఈ కారణంగా ఉదారతతో ఆదుకుని తోడు నీడగా వుండేందుకెవ్వరూ ముందుకు రారంది. ఒకవేళ నిన్నర్థం చేసుకున్నవారెవరైనా ముందుకొస్తే చేసుకుంటావా? అన్నాను. చేసుకుంటానంది. కానీ... నేను మాత్రం అలా ఆలోచించలేకపోతు న్నాను" అంది విజయ.

"మీ ఆలోచన సరైనది కాదు. ఏ విలువల్ని చూసి ప్రేమించటం జరిగిందో, తిరిగి అదే విలువల్ని అందివ్వగల వ్యక్తిని చేసుకోవటం లో తప్పేం లేదు."

"అలాంటి నమ్మకం మీకు, మాఅక్క మీదుందా?"

"ఏమిటి మీరంటూన్నది?" బిత్తరపోయాడు శ్రీకర్.

విజయ గుచ్చిగుచ్చి మళ్లీ మళ్లీ ప్రశ్నించింది.

ఈ సారతని మనసు ఎటో ఎటో వెళ్లిపోయి, మెల్లిగా ప్రకంపనలు మొదలై, అతని హృదయఫలకాన్ని ముట్టడి చేశాయ్. ఈ సారిక విజయకేసి చూస్తూ "ఆఁ! వుంది" అన్నాడు.

"థాంక్యూ! శ్రీకర్‌జీ, థాంక్యూ!!" అమితానందంగా అంది.

సరిగ్గా అదే సమయానికి డాబా మీదికొచ్చిన వసుంధరకేసి అదోలా చూస్తూ, ఆమె వెనకాలే వచ్చిన బాబును అమాంతం ఎత్తుకునేసి ముద్దులలో ముంచెత్తాడు.

"ఇవ్వాళ ఇంతానందంగా వున్నారేంటండీ?" అంది అయోమయం గా వసుంధర.

"నే చెబుతాను విను. ఇంతకాలంగా నేను పెళ్లి చేసుకోనని నీతో చెబుతూవచ్చానా? ఇప్పుడిక నా నిర్ణయం మార్చుకున్నాను."

"అంటే?"

"నేను పెళ్లి చేసుకో నిర్ణయించుకున్నాను."

"శుభం. ఇంతకీ ఎప్పుడేంటి?"

"నీ పెళ్లవగానే!"

"నా పెళ్లా?" నోరు తెరిచేసింది వసుంధర

"షాకవకు తల్లీ! గమ్మున నాతో కిందికి నడు!" వసుంధర చేయి పట్టుకుని, గబగబా మెట్లు దిగి, తిన్నగా దేవుడి గదిలోకెళ్లిన విజయ, చేత కుంకుమభరిణ పట్టుకుని రాగానే, అందులోని కుంకుమ తీసి వసుంధర ముఖాన బొట్టు పెట్టాడు శ్రీకర్.

సరిగ్గా అదేసమయానికి, బయటి నుంచి వచ్చి గడప దాటి లోని కొచ్చిన రమణయ్యగారా దృశ్యం కళ్లారా చూసి, అమితానందంగా శ్రీకర్ దగ్గరికెళ్లి, "బాబూ! నీ విశాలమనోభావాలకు కృతజ్ఞుణ్ని. పసుపుకుంకుమలకు దూరమై మోడుగా నిలిచిన నా కూతురికి మళ్లీ వాటిని ప్రసాదించి, తోడుగా నిలిచేందుకంగీకరించిన నీలో ఓ సంస్కర్తను చూస్తున్నాను" అంటూ అప్రయత్నంగా చుతులు జోడించారు.

బదులుగా చిరునవ్వు నవ్వేడు శ్రీకర్

ఆ నవ్వు నెలవంకలా, జీవనకాంతిరేఖలా తోచింది రమణయ్యకు.